


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 10


## మహిళా ఆర్థిక చేయూతకు

# ప్రభుత్వం పెద్దపీట

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమంకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది.
- దశాబ్దాల క్రితమే మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరా గాంధీదే
- సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి







హైదరాబాద్, మేజర్ న్యూ (సిటీ ప్రతినిధి) : మహిళల ఆర్థిక చేయూతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , లిమేయర్ గద్వాల విజయలక్ష్మి లతోలి కలసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా ' శక్తి' కి ఎన్ని కోట్లయిన ప్రభుత్వం ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు.మహిళలు వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు.గత పది సంవత్సరాలు మహిళా సంఘాలను పట్టించుకున్న నాథుడు లేకుండా పోయడానికి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఎదిగేందుకు ఎన్ని కోట్లయినా

మిగతా 2లో

## జుమ్మెరాత్‌బజార్ పెట్రోల్ బంకు ప్రక్కన

# దర్గావద్ద పేరుకుపోయిన చెత్త చెదారం



అబిడ్స్‌జోన్ ఇన్‌చార్జ్జీ,మేజర్‌న్యూస్ః ఓవైపు నగరంలో కుండపోతగా కురుస్తున్న వర్షాలు....మరోవైపు ప్రార్థన స్థలం ప్రక్కనే విచ్చలవిడిగా చెత్త చెదారం పేరుకుపోయి,దుర్గంధం వెదజల్లుతున్న గోషామహల్ సర్కిల్ ఏ.ఎం.హెచ్.ఓ., సూపర్‌వైజర్ల నిర్లక్ష్యంవల్లనే ఈ ప్రాంతంలోగల రోడ్డు ప్రక్కన,ప్రార్థన స్థలంవద్ద చెత్త చెదారం పేరుకుపోయినా తమకేమి పట్ట నట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వినవస్తున్నాయి.

మిగతా 2లో

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇబ్బందులు

- నాలాపై ఆక్రమణలను తొలగించాలి
- ముఖ్యమంత్రి స్వయంగా వచ్చినా ఫలితం లేదు
- జిహెచ్ఎంసీ, హైడ్రా మధ్య సమన్వయ లోపం
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన అమీర్‌పేట్ డివిజన్‌లోని గాయత్రీ నగర్‌ను శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీలో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన నాలా విస్తరణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.నాలాపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఆక్రమణలను అడ్డుకోవాలని సూచించారు .గతంలో చెప్పినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం,సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే పనుల్లో జాప్యం జరుగుతుందని తలసాని అన్నారు.స్థానికంగా ఉన్న నాలాలో

మిగతా 2లో

## మహిళలు స్వయం ఉపాధిశక్తితో

# ఆర్థికంగా ఎదగాలి

స్వయం ఉపాధి శిక్షణ పరికరాల కొనుగోలుకు రూ 2,50,000 అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహిళలు స్వయం ఉపాధి శక్తితో ఆర్థికంగా ఎదగాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో మహిళలకు స్వయం ఉపాది శిక్షణకు అవసరమైన సామాగ్రి కొనుగోలు నిమిత్తం తన స్వంత డబ్బు లు రూ 2,50,000/ (రెండున్నర లక్షలు)ను అందజేశారు. ఇందులో జూకి స్టిచ్చింగ్ మెషిన్లు 5, స్టిచ్చింగ్ మెషీన్లు 5, పికో మేషిన్స్ 2,కట్టింగ్ టేబిల్ 2, ఛైర్స్ 50, మీటిం గ్ టేబిల్ 1,మెషీన్ స్టూల్స్ 12,, 1 అల్మారా కొనుగోలు కోసం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఈ డబ్బును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, చంద్రకళ, ప్రేమలత, తార, లక్ష్మి, లలిత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలీ రమేష్, జనార్దన్, బంటి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక చేయూతకు ప్రభుత్వం పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి :** ఖర్చు చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. హైదరాబాదు నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్ఎంసి పరిధిలో 30 సర్కిల్స్లో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచుతామని అన్నారు. జీహెచ్ఎంసీ అధ్వర్యంలోనీ మెప్మా ద్వారా రూ 41.51 కోట్ల వడ్డీ లేని రుణాలలను చెక్కు రూపంలో అందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. హైదరాబాద్ పట్టణంలో పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసే కుటుంబాలు వ్యాపార పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారు వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుందని అన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్దిమంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం రికార్డు సృష్టించాం, ఇది మా సంకల్పబలం అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు మీ శ్రమ వృధా కాదు, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటాం అన్నారు. హైదరాబాద్ మహానగరం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారు అని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామం మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుంది, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించాం మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు కు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలను మహాలక్ష్ములుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటివరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందజేస్తుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారు ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టింది అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు బిల్లులు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. మహిళా సాధికారతకు అత్యంత

**ప్రాధాన్యత. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..మంత్రి పొన్నం** ... ప్రభాకర్ మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతీస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మన ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న 32,813 సంఘాలకు 41 కోట్ల 51 లక్షల మేర ఈ రోజు వడ్డీలేని రుణాలు మహిళలకు అందిస్తున్నామని అన్నారు. జుబ్లిహిల్స్ నియోజకవర్గంలో 814 సంఘాలకు 84 లక్షల రూపాయాలు వచ్చాయి. మొత్తం 8130 మంది మహిళలకు లబ్ధి జరగనుందని అన్నారు. మహిళలు రుణాల ద్వారా వారు ఆర్ధికంగా నిలదుక్కుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. గత 4 ఏండ్లలో రాజధాని హైదరాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీలు ఇవ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి ద్వారా 35 క్యాంటిన్లు, 80 కుట్టు మిషన్ల యునిట్లు, 63 ఫుడ్ ప్రాసెసింగ్ యునిట్లు అందించామని అలాగే 760 గ్రూపులకు 55 కోట్ల 72 లక్షల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాలించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఆ దిశగా అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ వారసులుగా మహిళలకు న్యాయం చేసే ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. ఈ ఒక్క నియోజకవర్గంలోనే 41 వేల మంది కొత్త రేషన్ కార్డులు అందివ్వడమే కాకుండా కుటుంబంలోని ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. 222 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరిగిందని, 7400 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం అందించామని స్పష్టం చేశారు. ఆ డబ్బుకు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నామని.. ఎన్నో పథకాలు ద్వారా సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. **మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. కోటి మందిని కోటీశ్వరులు చేయటమే ప్రభుత్వ లక్ష్యం... మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ...** మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలు చేపడుతోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు పేర్కొన్నారు. ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళలు ప్రతి ఒక్కరూ సంఘాలలో సభ్యులుగా ఉండి వడ్డీ లేని రుణాలను ఉపయోగించి మహారాణులుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీల ద్వారా ?41.50 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఇతర మంత్రులతో కలిసి ఆమె అందించారు. ప్రజా పాలనలోనే మహిళా పొదుపు సంఘాలు ఏర్పడి, గత ఒక సంవత్సరంలోనే ?27 వేల కోట్ల బ్యాంక్ లింకేజీలు అందించడమే కాకుండా, రుణాలపై వడ్డీని ప్రభుత్వం భరించడం వల్ల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందుతున్నాయని తెలిపారు. మహిళల రుణ రీపేమెంట్ రేటు 98% ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా అభినందించారు. మహిళలు పెట్రోల్ బంకులు, పాల కేంద్రాలు, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు విజయవంతంగా నడుపుతున్నారని మంత్రి వివరించారు. హైదరాబాద్లో 30కి పైగా క్యాంటీన్లు, సెక్రటేరియట్లో కూడా మహిళా సంఘాల క్యాంటీన్ నడుస్తోందని తెలిపారు. నారాయణపేటలో మహిళలు నడిపిన పెట్రోల్ బంక్ ఆరు నెలల్లోనే ?13.80 లక్షల లాభాన్ని తెచ్చి సత్తా చాటిందని గుర్తుచేశారు. అదేవిధంగా, మహిళా సంఘాలకు ఉచిత బస్సులను మాత్రమే కాకుండా యజమాన్య హక్కులు కల్పించడం వల్ల ప్రతి మండల సంఘానికి నెలకు ?70 వేల ఆదాయం వస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు కుట్టుమిషన్లు, 63 ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు, స్కూల్ యూనిఫామ్లు, అంగన్వాడీ యూనిఫామ్ల కుట్టుపనులు, ధాన్యం కొనుగోలు పనులు అప్పగించడం ద్వారా కోట్ల రూపాయల ఆదాయం లభిస్తోందని చెప్పారు. మహిళల కోసమే ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ?500కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల భద్రత కోసం మహిళా సంఘ సభ్యురాలు మరణిస్తే కుటుంబానికి ?10 లక్షల ఇన్సూరెన్స్ అందించబడుతోందని, గత ఏడాదిలోనే 410 కుటుంబాలకు ?40 కోట్లకు పైగా మంజూరైందని తెలిపారు. అదేవిధంగా లోన్ భీమా ద్వారా సభ్యురాలు మరణించిన సందర్భంలో ?2 లక్షల వరకు రుణమాఫీ చేస్తోందని, ఇప్పటికే 5,474 కుటుంబాలకు ప్రయోజనం కలిగిందని వివరించారు. గత ప్రభుత్వ పాలనలో మహిళల పొదుపు నిధులపై ద్రోహం జరిగిందని, ?1,800 కోట్లు, ?3,500 కోట్ల వడ్డీ నిధులు ఎగవేయబడ్డాయని విమర్శించారు. బతుకమ్మ పండుగపైనా రాజకీయాలు చేయడం దుర్మార్గమని సీతక్క మండిపడ్డారు. మహిళలు మహారాణులుగా నిలవడం, కోటి మహిళలను కోటీశ్వరులు చేయడం ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ గారితో కలిసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. **మహిళా పథకాలు మరింత చేరువలో రుణాలు అందించటం ప్రభుత్వ సంకల్పం... రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్...** కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించటం ప్రభుత్వ సంకల్పమని, సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అలాగే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క గారి ప్రత్యేక చొరవతో వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా బలపడుతున్నారని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాలు పెట్రోల్ బంక్ నిర్వహిస్తూన్నారని అన్నారు. అలాగే మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, గ్యాస్ ఏజెన్సీలు, ఇందిరమ్మ క్యాంటీన్లు అలాగే ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు అందించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. **మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ....** మహిళా సంక్షేమం అనగానే గుర్తుకు వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వమేననీ అన్నారు. దశాబ్దాల క్రితమే మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీ నని అన్నారు. మహిళల సాధికారత మన ప్రభుత్వం తోనే సాధ్య అన్నారు. స్వయం సహాయక సంఘాల (%హాఎ+%) ను ఏర్పాటు చేసి, లక్షలాది మహిళల ఆర్థిక బలానికి పునాది వేసిందనీ మేయర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి మహిళను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు %=ఐజ% బస్సుల్లో ఉచిత ప్రయాణం, ?500 కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసం అమలు అవుతున్నాయన్నారు. %+ఎవీజ% పరిధిలో మాత్రమే 50,764 సంఘాలు ఉండగా, వీటిలో 5,09,957 మంది మహిళా సభ్యులు ఉన్నారన్నారు.. ప్రతి సంవత్సరం ఈ సంఘాలకు బ్యాంకులు రుణాలు ఇస్తూ, ప్రభుత్వం వడ్డీ భారం భరిస్తోందన్నారు. 2014-15 నుండి ఇప్పటివరకు మొత్తం ?6,194 కోట్లు బ్యాంకుల ద్వారా సంఘాలకు రుణాలు అందాయనీ,ఈ ఏడాది (2025-26)లో ఇప్పటి వరకూ 3,609 సంఘాలకు ?413.77 కోట్లు రుణాలు మంజూరు అయ్యాయనీ చెప్పారు. 2023%-%24 మరియు 2024%-%25 ఆర్థిక సంవత్సరాలకు గాను మొత్తం 32,813 సంఘాలకు మన ప్రజా ప్రభుత్వం ?41.51 కోట్లు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలో మాత్రమే 813 సంఘాలకు ?84 లక్షలు విడుదల చేసి, 8,130 మంది మహిళా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చాం. మన రాష్ట్ర మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. “కోటి మహిళలు కోటీశ్వరులు కావాలి” అనే కలను నిజం చేసేందుకు ఈ వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ, టి ఎస్ ఎస్ చైర్పర్సన్ డాక్టర్ వెన్నెల , సీఈఓ సెర్ఫ్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ పంకజ, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జుమ్మెరాత్‌బజార్ పెట్రోల్ బంకు ప్రక్కన దర్గావద్ద పేరుకుపోయిన చెత్త చెదారం

**మొదటి పేజీ తరువాయి :**
రోడ్లమీద పేరుకుపోయిన చెత్తను ఏప్పటికప్పుడు తొలగించవల్సిన బాధ్యత బల్దియా పారిశుధ్య సూపర్‌వైజర్‌మీద ఉన్నప్పటికి, తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అసలే భారీ వర్షాలవల్ల పేరుకుపోయిన చెత్త,చెదారంనుంచి తీవ్ర దుర్వాసన, ఈగలు,దోమలు వృద్ధి చెంది,స్థానికుల పాలిటశాపంగా మారడమేగాక, ప్రజలు జ్వరాలు, మలేరియా,డెంగ్యూ వ్యాధులకు గురిఅయ్యే అవకాశం ఉంది. ఈ విషయంలో గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ పి.లాల్‌సింగ్ ఏవిధంగా స్పందించి,పేరుకుపోయిన చెత్త,చెదారాన్ని బల్దియా పారిశుధ్య సిబ్బందిచేత తొలగించేందుకు ఏవిధంగా కృషిచేస్తారో వేచిచూడాలి.

## మధుయాష్కిగౌడ్‌ని పరామర్శించిన ‘ఉప్పల’



హయత్ నగర్, మేజర్ న్యూస్: స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని శనివారం బంజారా హిల్స్ లోని ఆయన నివాసానికి వచ్చి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇబ్బందులు

**మొదటి పేజీ తరువాయి :**పూడిక పూర్తిగా తొలగించాల న్నారు. ముఖ్యమంత్రి వచ్చి పర్యటించినా ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆయన విమర్శించారు. జిహెచ్ఎంసీ,హైడ్రా అధికారులు హడావుడి చేసి వెళ్లడమే తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. నగరంలోని నాలాల్లో పూడిక తొలగిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో ఆ ఆనవాళ్లు కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక సమీక్ష జరపాలని,అవసరమైతే నాలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. నాలా పనులు త్వరగా పూర్తయితేనే భవిష్యత్తులో ముంపు సమస్య ఉండదని స్పష్టం చేశారు. కాగా,ఇటీవల కురిసిన వర్షాలకు తమ కాలనీ పెద్ద మొత్తంలో మునిగి ఆర్థికంగా చాలా నష్టపోయామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాలా పనులు పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోందని,వర్షాలు కురిస్తే తమకు ఇబ్బందులు తప్పడం లేదని వారు వాపోయారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటిని వదలడం వల్ల తమ కాలనీ మునిగి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డీసీ జయంత్,టౌన్ ప్లానింగ్ అధికారి మన్సూర్,హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి,వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీనివాసులు,స్ట్రీట్ లైట్ డీఈ దీప్తి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్,నామన సంతోష్ కుమార్,ప్రవీణ్ రెడ్డి,పీయూష్ గుప్త,వనం శ్రీనివాస్,కట్టా బలరాం, సత్యనారాయణ,బాసా లక్ష్మి,రాజేశ్వరి,లక్ష్మి, కాలనీ వాసులు రాజు,నర్సింహ,వినోద్, ప్రసాద్ తదితరులున్నారు.

# గేటెడ్ కమ్యూనిటీ మహిళలకు అవగాహన సదస్సు



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ పోలీస్ కమిషనర్ పి.సుధీర్ బాబు ఆదేశాల మేరకు నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో బండ్లగూడలోని సహభావన రాజీవ గృహకల్ప గేటెడ్ కమ్యూనిటీ మహిళల కోసం శుక్రవారం ప్రత్యేకంగా షీ టీమ్ అండ్ సి డి ఈ డబ్ల్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, హక్కులు, చట్టపరమైన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఎటువంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 9490617111, డయల్ 100, హాక్ఐ యాప్ ద్వారా సమాచారమివ్వాలని సూచించారు. నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయాల విషయంలో ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు రావాలన్నారు. వేధింపులు ఎదురైతే సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించాలి. మహిళా రక్షణలో రాచకొండ పోలీసులు కట్టుబడి ఉన్నారు" అన్నారు. రాచకొండ షీ టీమ్ ఇన్స్పెక్టర్ అంజయ్య మాట్లాడుతూ షీ టీమ్ వద్ద ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. ఇప్పటి వరకు సి డి ఈ డబ్ల్యూ ద్వారా 704 దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. పోలీస్ స్టేషన్ ద్వారా వచ్చిన భార్యాభర్తల వివాదాలకు కూడా కౌన్సిలింగ్ నిర్వహించాము. అలాగే సైబర్ క్రైమ్, పోక్సో, కొత్త చట్టాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో షీ టీమ్ సభ్యులు, సరోర్నగర్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు, షీ టీమ్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సి డి ఈ డబ్ల్యూ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి అనూష, కౌన్సిలర్ స్రవంతి సరిత, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ శ్రీమతి శోభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహభావన టౌన్షిప్ %జ%-బ్లాక్ అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు, సెక్రటరీ అబీద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొని పోలీసుల సూచనలను అభినందించారు.

# శిఖర స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ, విజయదశమి వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృ తి సంప్రదాయాలు ఉట్టిపడేలా దుండిగల్ మున్సిపాలిటీ లోని బౌరంపేట్ లో గల శిఖర స్కూల్ లో శనివారం బతుకమ్మ, విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ లో చదివే ఎల్.కె.జి విద్యార్థులు వేసిన నవదుర్గామాత వేషం అందరిని ఆకట్టుకుంది. దేవలోకం నుండి దేవతలంతా భువికి దిగివచ్చారా అన్నట్లుగా అనిపించిందని స్కూల్ ప్రిన్సిపల్ హేమలత అన్నారు. బాలబాలికలు చేసిన దాండియా డ్యాన్స్, శాస్త్రీయ నృత్యాలు అందరిని అలరించాయని అన్నారు. ఈ విజయదశమి సందర్భంగా ప్రతిఒక్కరు తలపెట్టే పనులన్ని విజయవంతం కావాలని స్కూల్ ప్రిన్సిపల్ తో పాటు సిబ్బంది ఆకాంక్షించారు. అనంతరం బతుకమ్మ, విజయదశమి పండుగుల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

## యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తూ ఉపాధి మార్గాలు చూపే కార్యక్రమాలకు జిహెచ్ఎంసి మద్దతు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా యువత సాధికారతకు నడుం బిగించాయి. క్వియర్ బంధు అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన లాభాపేక్షలేని సంస్థ వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1%వీ1దీ)%అణగారిన వర్గాల సాధికారత, యువత నాయకత్వ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన శిక్షణ కార్యక్రమాలకు మద్దతు నిస్తున్నాయి. ఇందులో భాగంగా 20 మంది ఉద్యోగార్థులకు డిజిటల్ లిటరసీ, ప్రొఫెషనల్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. వారిలో 6 మందికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించారు. తదుపరి దశలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.ఈ సందర్భంగా "1.5 మ్యాటర్స్" అనే ప్రచారం గురించి చర్చ జరిగింది. వాతావరణ పరిరక్షణ, సస్టైనబిలిటీపై యువతలో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ప్రచారం సాగుతోంది.సమానత్వంతో కూడిన తెలంగాణ అనే సీఎం అనే నినాదానికి అనుగుణంగా ఈ కార్యక్రమాలు ఉన్నాయి. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్%-%ఎస్యుఎచ్ఎం) ఎస్. పంకజా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రమాదేవి లంక తదితర అధికారులు శుక్రవారం ఉద్యోగార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## అథ్లెటిక్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగపరుచుకోండి

- కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. దసరా సెలువుల సందర్భంగ విద్యార్థులు తమ సమయం వృధా చేయకండా జీటీఎస్ కాలనీలోగల విద్యుత్ శాఖ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ ఉచిత కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగపరుచుకోవాలని సమాజిక సేవ నేత డాక్టర్ కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శనివారం కోచింగ్ శిబిరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీటీఎస్ కాలనీ ట్రాన్స్‌కో గ్రౌండ్‌లో ఈ నెల 22 నుండి అక్టోబర్ 5 వరకు విద్యార్థులకు అథ్లెటిక్స్‌లో ఉచితంగా కోచింగ్ ఇచ్చే శిబిరం ఏర్పాటు చేస్తున్నాము. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ఇలాంటి కళలో శిక్షణ పొందలేని వారికి ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఉచిత కోచింగ్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తు ఈ అవకాశాన్ని వినయోగించుకోవాలని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ అనిల్ తాయప్ప, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో కార్పొరేటర్,అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ పరిధిలో వరద ముంపు కు గురైన కాలనీలను రెండో రోజు శనివారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అధికారులతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా సిఫిల్ కాలనీ, రామచంద్ర ఎంక్లేవ్ కాలనీలలో వరద ముంపు గురైన ప్రాంతాల్ని పర్యవేక్షించారు. వర్షాల వల్ల బండ చెరువు ద్వారా వచ్చే వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరా రు. వరద నీటి ముంపు నివారించడానికి, అవసరం ఉన్న ప్రదేశాల్లో నాలా వెడల్పు చేయటం, వెంటనే పూడిక తీయించడం, కాలువ ఎత్తు పెంచి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ లోని, ఎన్ఎండిసి కాలనీ, షిరిడి నగర్ , రామచంద్ర ఎంక్లేవ్, వసంతపురి కాలనీ, ప్రశాంత్ నగర్, సత్తిరెడ్డి కాలనీలలో వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, డివిజన్ అధ్యక్షులు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, హరీష్ , కిషోర్ కాలనీ వాసులు వీఆర్ కె మూర్తి, మారుతీ రావు, విక్రమ్, కృష్ణమూర్తి, రామం, డాక్టర్ మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో దసరా సెలవుల కారణంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ముందుగానే నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని కూడా పెంచుకోవాలని సూచించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను బాధ్యతాయుతంగా కీర్తించడమే ఎన్ఎస్ఎస్ ఆశయమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, కోఆర్డినేటర్ నరసింహ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యాదగిరి రెడ్డి, శారదా దేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో వాటర్ డ్రైన్ పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీ ముంపునకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం కోసమే రూ.80 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు త్వరలో ప్రారంభంతో చెక్ పెడతామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీలో ప్రతి వర్షం పడినప్పుడూ తలెత్తే ముంపు సమస్యను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించారు.

## ప్రతీ ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే పవిత్రమైన పండుగ బతుకమ్మ : వడ్డేపల్లి యామిని



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని వడ్డేపల్లి యామిని అన్నారు. కూకట్ పల్లిలో శనివారం జరిగిన బతుకుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి యామిని మాట్లాడుతూ ప్రతీ ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు.

## గవర్నమెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తు ఉత్తమ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి

● చదువులో రాణించడంతోపాటు నైతిక విలువలు పెంచుకోవాలి ● నలంద విద్యార్థులతో ముఖాముఖిలో డీజీపీ జితేందర్ పిలుపు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ (ఐపీఎస్) పిలుపునిచ్చారు. చదువులో రాణించడంతోపాటు నైతిక విలువలు పెంచుకోవాలని ఆయన వారికి సూచించారు. వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి డీజీపీ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. వీటితోపాటు ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పనిచేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడం గురించి మాత్రమేగాక స్వీయ క్రమశిక్షణ, తెలివితేటలు, నైతిక విలువలను పెంపొందించేదిగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరిలో హనుమంతుడిలా అపారమైన శక్తి దాగి ఉంటుందని, దానిని గుర్తించి వెలికి తీయగలిగిన వారే విజయ శిఖరాలను అధిరోహిస్తారని డీజీపీ పేర్కొన్నారు. మేధస్సు వల్లనే అమెరికాలో మన భారతీయుల జనాభా 2 శాతమే అయినా అమెరికా జిడిపి కి 8 శాతం అందిస్తున్నారన్నారు. మన పనిని మనమే మూల్యాంకనం చేసుకోవాలని, దేశవ్యాప్తంగా పోలీసుల పనితీరు పట్ల నిర్వహించిన నివేదికలో తెలంగాణ పోలీసులు దేశంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. ముఖ్యంగా మన విద్యాసంస్థలు జ్ఞానం, విలువల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన నాయకుల తరాన్ని మన దేశానికి అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో నలందా విద్యా సంస్థల కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత మెంటర్ అండ్ లా ఎక్సలెన్స్ సివిల్ సర్వీసెస్ రాంబాబు, నలందా విద్యాసంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా, డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ, గౌరవ అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'విశ్వబ్రాహ్మణుల చరిత్ర,సంస్కృతి' వ్యాససంకలనం ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విశ్వబ్రాహ్మణుల చరిత్ర ,సంస్కృతి-స్ఫూర్తి వ్యాస సంకలనం గ్రంథావిష్కరణ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం వేదికపై జరిగింది. ధర్మపీఠం సభాపతి ఆచార్య త్రిమూర్తుల గౌరీశంకర్ సభకు అధ్యక్షత వహించారు. ఎర్రోజు లక్ష్మణాచార్యులు, పులుకూరి చంద్రప్రకాశ్,గార్లపాటి గురుబ్రహ్మచార్యులు, కొండపి వెంకట గణేష్ బాబు సంపాదకులుగా వ్యవహరించారు. వేముల వాడ మదన్‌మోహన్ , లాలుకోట వెంకటాచారి, పెదపాటి నాగేశ్వరరావు, పద్దోజు నాగేశ్వరరావు,చోడాసాంబశివరావు,నూతలపాటి వెంకట రత్నచారి,ఎం. వీరబ్రహ్మేంద్రాచారి ,గ్రంథసంపాకులు, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ వ్యాసంకలనం విశ్వబ్రాహ్మణ సమాజానికి స్ఫూర్తినిస్తాయని సంపాదక వర్గం పేర్కొంది. విశ్వబ్రాహ్మణ సంస్కృతి విస్తృత ప్రచారం కావాలని పెదపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. లాలుకోట మాట్లాడుతూ ఈనెల 28న జరిగే విశ్వకర్మజయంతికి విశ్వబ్రాహ్మణులు తరలి రావాలని కోరారు. రామదుగు మాట్డాతూ రచయితల రచనలు పెరగాలని , వారికి ప్రోత్సాహం అవరసరమని అన్నారు. సంపాదకవర్గాన్ని ఆయన సత్కరించారు. వేముల వాడ మదన్ మోహన్(తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)మాట్లాడుతూ మన సమాజానికే కాక ఇతర సామాజిక వర్గాలకు మన ప్రశస్తిని పరిచయం చేయాలని సూచించారు. ఇప్పటికే సమాజంలో విశ్వబ్రాహ్మణుల గొప్పతనం వ్యాప్తమై ఉందని, మన కీర్తిని గౌరవిస్తున్నారని ఆయన అన్నారు. క్రమశిక్షణతో ,ఐక్యతతో మన సమాజాలు ఎదగాలని ఆయన సూచించారు. రానున్న తరాలకు మన చరిత్ర తెలిసేందుకు ఈ పుస్తకం దోహదపడుతుందని ఆచార్య గౌరీశంకర్ పేర్కొన్నారు.

# దుర్గామాత మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నర్వహించిన ఇన్‌స్పెక్టర్ నరసింహ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్: సోమవారంనుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా శనివారం సాయంత్రం సుల్తాన్‌బజార్ ఇన్స్పెక్టర్ కె. నరసింహ ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టించే శ్రీదుర్గామాత అమ్మవారి విగ్రహాల మండపాల నిర్వాహకులతో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా దిశా,నిర్దేశం చేశారు. మండపాలవద్ద నిర్వాహకులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని,ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించవద్దని,డి.జె.లను ఏమాత్రం వినియోగించవద్దని, మండపాలవద్ద అన్ని భక్తి,ఆధ్యాత్మిక గీతాలు,వాతావరణం నెలకునేవిధంగా తగిన చొరవ తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో వైర్లను ఏప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని,సి.సి.కెమెరాలనుకూడ ఏర్పాటు చేసుకుంటే ఎంతో బాగుంటుందన్నారు. శ్రీదుర్గా మాతా నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం,భక్తియుతంగా నిర్వహించి, శాంతియుతంగా నిమజ్జనం కార్యక్రమం జరిగేవిధంగా తమ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ. ధర్మారావు,ఎస్.ఐ.లు సాయిరాం,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేశ యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవిలు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మూడు లక్షల యాభైవేల రూపాయల సిఎంఆర్‌ఆఫ్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్‌ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్‌ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, పెద్ద అంజి యాదవ్, బాలకృష్ణారెడ్డి, ఆరిఫ్, మక్బుల్ బాయ్, సురేష్ రెడ్డి, లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్‌పీడీసీఎల్ 1104 యూనియన్ డిస్కం నూతన కార్యవర్గం ఎన్నిక

సర్వసభ్య సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబా



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: టీజీఎస్‌పీడీసీఎల్ డిస్కం 1104 యూనియన్‌కు శనివారం నూతన కార్యవర్గం ఎన్నికైంది. సూర్యాపేటలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అయిదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎ.వేణు, ఐదోసారి కార్యదర్శిగా ఎన్నికైన జి.సాయిబాబా, నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్.వెంకన్న, మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అదనపు కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికైన జాయింట్ సెక్రటరీ యాదగిరితో పాటు ఇతర నాయకులకు, కార్యవర్గానికి రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రాజేందర్, అదనపు ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారు ఆర్.జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన వారందరినీ యూనియన్ సభ్యులు, ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డాక్టర్ ఎ.ఎస్.రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్‌న్యూస్:ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) వ్యవస్థాపకుడు డాక్టర్ ఎ.ఎస్. రావు గారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. Dr AS Rao 111 పుట్టిన రోజు సందర్భంగా %జుజ ఛీుస్తుుతీ% కమ్యూనిటీ హాల్ వద్ద అలాగే సాయి సుధీర్ కాలేజ్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం AS Rao విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత హెూమి జై బాబా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఏఎస్‌రావునగర్‌కు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన బాటలో అందరూ ముందుకు సాగాలని ఆయన జయంతిని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు అభినందనీయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , సొసైటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ డి.ఈ. ఎ.ఈ. లావణ్య తో కలిసి గొల్లపులయ్య బావి పరిసరాల్లో పర్యటించారు. అనంతరం అక్కడ ఉన్న బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మీకు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన మూసినది తీరం రజక సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూసినదితీరంలోని బెడ్‌లో తమకు కేటాయించిన 20 గుంటల స్థలాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ,ఈ.వో.,ఇన్‌స్పెక్టర్‌లుకల్సి ఇతర వర్గానికి చెందిన ఏడుగురికి కేటాయించి, అట్టి స్థలంలో అక్రమంగా షెడ్ల నిర్మాణానికి తగిన అనుమతి ఇచ్చిన దేవాదాయ శాఖ అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకుని,తమకు తగిన న్యాయం చేయాలంటూ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మూసినది తీరం రజకులు మణికొండ విష్ణు,మణికొండ బాలమ్మల ఆధ్వర్యంలో సి.పి.ఐ. పార్టీ సీనియర్ నాయకుడు వాసం కుమార్, రజక సంఘం నేతలు సీమల ఆశోక్,సీమల బాబు, సీమల జ్ఞాని పహిల్వాన్,సీమల ప్రేమ్‌కుమార్,సత్య నారాయణ,శ్యామ్‌లుకల్సి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనుకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ భూమి విషయంపై 2022లో డబ్ల్యు.పి. నెం.20883 ప్రకారం హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, దేవాదాయ శాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి,తమకు సంబంధించిన స్థలాన్ని ఇతరులకు కేటాయించారని రజకులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పందించి, కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ రాసిన లేఖపై , పూర్తి విచారణ జరిపిస్తామని,ఈ స్థలంను ఇతర వర్గాలకు లీజుకు కేటాయించడంలో తమ శాఖ అధికార,సిబ్బంది ఏమాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్న,వారిమీద శాఖపరమైన చర్యలు తీసుకుని,బాధితులకు న్యాయం చేస్తానని మూసినది తీర రజకులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తగిన హామీ ఇచ్చారు. ప్రారంభంలో రజక సంఘం నేతలు,సి.పి.ఐ. నేత వాసం కుమార్ ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# త్వరలో ఏకలవ్య నగర్‌లో యూపీహెచ్‌సీ భవన నిర్మాణం ప్రారంభం

● కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ● ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో రూ 1 కోటి 43 లక్షలు నిధులు మంజూరు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఏకలవ్య నగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ (యూపీహెచ్ సీ) భవన నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించిందని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు.శనివారం ఆమె, మల్కాజిగిరి ఆర్ ఐ పరమేశ్వర్ రెడ్డి, సర్వేయర్ ప్రశాంతలతో కలిసి ఏకలవ్య నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా యూపీహెచ్ సీ భవన నిర్మాణా నికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ గౌతంనగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా యూపీహెచ్ సీ సెంటర్ ఉన్నప్పటికీ, సొంత భవనం లేకపోవ డంతో అద్దె ఇళ్లలో దీనిని నడుపుతున్నారని తెలిపారు. సొంత భవన నిర్మాణం చేయిం చాలనే లక్ష్యంతో తాను ప్రతిపాదించగా, దీనికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి భవన నిర్మాణానికి రూ 1 కోటి 43 లక్షలు మంజూరు చేయించారని చెప్పా రు. ఈ సందర్భంగా ఏకలవ్య నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కార్పొరేటర్ చెప్పారు. ఈ సందర్భంగా ఏకలవ్య నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో భవన నిర్మా ణం చేపట్టడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మైస య్య, నర్సింగరావు, చిట్టిబాబుతో పాటు బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాద వ్, సిద్ధిరాములు, బైరు అనిల్, కావలి శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ శాంతి అవార్డు

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : గత 25 సంవత్సరాలుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధి కి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు 20 25 కు ఎంపికైనట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా అవార్డును ప్రధానం చేయనున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని



దెబ్బడగూడ గ్రామం కి చెందిన ఏనుగు జంగారెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు,శాంతి,సామర మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.

# వర్షం వస్తే చెరువును తలపిస్తున్న సచివాలయనగర్ ఇండోర్ స్టేడియం

● షటిల్ కోర్టు నిర్వహణపై జిహెచ్ఎమ్‌సి క్రీడా విభాగం తీవ్ర నిర్లక్ష్యం ● డబ్బులు వసూలు చేస్తు నిర్వహణను పట్టించుకోవడం లేదంటు క్రీడా కారుల ఆవేదన ● సొంత నిధులతో మరమ్మతులు చేయించుకుంటున్న క్రీడాకారులు ● స్టేడియంను సందర్శించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్ఎమ్‌సి క్రీడా విభాగం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా పని చేస్తుందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సచివాలయనగర్ కాలనీలోని షటిల్ కోర్టు క్రీడాకారులు కోర్టులో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సమస్యలు పరిష్కరించాలని కోరుతు కార్పోరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ వెంటనే సచివాలయనగర్‌లోని షటిల్ కోర్టును జిహెచ్ఎమ్‌సి స్పోర్ట్స్ విభాగం ఇన్‌స్పెక్టర్ అంబికరాణితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఇండోర్ స్టేడియం పై కప్పు కురుస్తుందని, తద్వారా కోర్టు ప్రాంగణం మొత్తం నీటితో నిండి పోతుందని గ్రహించారు. సమస్యలు పూర్తిగా తెలుసుకున్న కార్పోరేటర్ మాట్లాడుతూ స్టేడియం ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడే ఉందని, కనీస నిర్వహణ లోపించిందన్నారు. షటిల్ ఆడే వారి వద్ద నుంచి ఒక్కొక్కరికి 5 వందల రూపాయలు ఫీజు వసూలు చేసి నిర్వాహణ మా త్రం గాలికి వదిలేశారని అన్నారు. జిహెచ్ఎమ్‌సికి ఫీజు కడుతున్న ప్రజలు నిర్వహణ వారే సొంతంగా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు రెండు లక్షల వరకు ఖర్చు పెట్టి స్టేడియం లోపల బ్యాట్లు తదితర వస్తువులను సమకూర్చుకున్నారని తెలిపారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే తమకేమి పట్టనట్లుగా ఉంటున్నారని ఇంత నిర్లక్ష్యం తగదన్నారు. వెంటనే ప్రతిపా దన సిద్ధం చేసి మరమ్మతులు చేపట్టాలని తద్వారా క్రీడాకారుల ఇబ్బందులను తొలగించాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆంధోళన చేపడుతామని ఈ సందర్బంగా కార్పోరేటర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అజయ్, మూర్తి, అనిల్, రాజేష్, జశ్వంత్, జగన్ తదితరులు ఉన్నారు.

# ఆర్‌కె నగర్‌లో డీసీ, కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా శనివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి ఆర్ కె నగర్ లో పర్యటించి, సమస్యల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ ఈ కాలనీలో గత కొన్ని రోజులగా గ్రీన్ వేస్ట్ (చెట్ల కొమ్మలు వగైరా ) ఎత్తివేత సరిగ్గా లేదని, కొన్ని ప్రాంతాల్లో శాని టైజేషన్ సరిగ్గా లేదని తెలిపారు. తమకు కేటాయించిన వాహనాలు రావట్లేదని అందు కే చెత్తను సకాలంలో తీసి వేయలేక పోతు న్నామని హార్టికల్చర్ రాజు సమాధానమి చ్చారు. ఎస్ఎఫ్ఏలను పరస్పర మార్పిడి చేయాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి వాహనాలు ఏర్పాటు చేయాలని డిసి జకి యా సుల్తానాను, కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. అనంతరం వారు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి సర్దార్ పటేల్ నగర్ నూతన పవర్ బోర్ వెల్ కోసం సర్వే చేయించారు. ఈ కార్యక్ర మంలో ఏఈ నవీన్, ఎస్ఎఫ్ఏ గిరి, చెన్నా రెడ్డి, బాబి, నర్సింహా, నాని, భరత్ తదితరు లు పాల్గొన్నారు.

# నేటి నుంచి శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో ఈనెల 21వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి శనివారం మేజర్ న్యూస్ కు తెలిపారు.ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ప్రతి నిత్యం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు దేవీ భాగవతం పై ప్రవచన కార్యక్రమము జరుగుతుందని వివరించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపార

# కల్లం అంజిరెడ్డి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పాఠశాలలకు సోమవారం నుంచి దసరా సెలవుల నేపథ్యంలో శనివారం మదీనాగూడలోని కల్లం అంజిరెడ్డి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విద్యార్థి నులు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను పాఠశాల ఆవరణలో ఉంచి మహిళ ఉపాధ్యాయులతో పాటు బాలికలు కలిసి పాఠశాల ఆవరణలో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాహిని,హెచ్ఎం నవీన్,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే భావి భారత పౌరులు : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

## చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, బాగా చదవి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ కేంద్ర,రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర ఎగ్జి క్యూటివ్ మెంబర్ స్వర్ణలత ఆధ్వర్యంలో శనివారం 'సేవా పక్వాడ' పక్షో త్సవ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగం గా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సర్వోద య విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఈ పోటీలో విజేతలకు బహుమ తులను ప్రధానం చేశారు. అనంతరం కార్పొ రేటర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూనే సమాజం పట్ల, దేశం పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభి వృద్ధి పనులు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, శత్రు దేశాల కుట్రలను భారత దేశం సమర్థవంతంగా తిప్పి కొడుతున్న తీరు తెన్నులను తెలుసుకోవాలన్నారు. ఆపరేషన్ సింధూర్ భారత్ ఘన విజయం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన 100 శాతం టారిఫ్ పన్నులు, వీటిపై ప్రధాని మోదీ ఎలాంటి వత్తిడికి లొంగకుండా, ధీటుగా బదులిచ్చిన వైనాన్ని, ట్రంప్ రాజీ మార్గంతో భారత్ తో కాళ్లబేరానికి వచ్చిన విషయాలను కార్పొరే టర్ రాజ్యలక్ష్మి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసంశెట్టి శ్రీని వాస్,గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మీడియా ఇంచార్జ్ వెంకట్ కిషోర్, జ్యోతి, డివిజన్ నాయకులు బలరాం, వాసుదేవన్న, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు

# సగరుల బతకమ్మను విజయవంతం చేయండి

## -బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

హిమాయత్‌నగర్ : సగర ఉప్పర సంఘం మహిళలు ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఘాట్ వద్ద ఆడే బతుకమ్మను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ పండగను జాతీయ పండుగ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సగర ఉప్పరి సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను కులమతాలకు పార్టీలకతీతంగా మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. శనివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బతుకమ్మ సంబరాల వాల్ పోస్టర్ ను సంఘం రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, గ్రేటర్ అధ్యక్షులు వెంకట్ స్వామి సగర, బిసి నాయకులు కుందారం గణేష్ చారి, మణిమంజరి లతో కలిసి జాజుల ఆవిష్కరించి మాట్లాడారు. మానవ సంబంధాలు, నైతిక విలువలకు ప్రతీక బతుకమ్మ పండగ అన్నారు. మైనార్టీ మహిళకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాన్ని బీసీ మహిళలకు కూడా వర్తింపజేసి రూ.1 లక్ష అందజేయాలని డిమాండ్ చేశారు. మహిళా అధ్యక్షురాలు స్రవంతి సగర



మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో గత 2015 నుంచి ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి కూడా సుమారు 2500 నుంచి 3000 మందితో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండ సురేఖ, సంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల గద్దర్, బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సత్యం, రవి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి పూజల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దుర్గామాత కు పూజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ కె .నరసింహ విజ్ఞప్తి చేశారు. శనివారం స్టేషన్లో అమ్మవారి విగ్రహ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మండపనిర్వాహకులు పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు

# కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషాధారణలు, నృత్య ప్రదర్శనలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. నవదుర్గ అవతారాలు అష్ట లక్ష్మల వేషాధారణలతో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు రామలక్ష్మణులు, రావణాసురేని వేషాధారణలతో నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, రవిచారి, అడ్మిన్ రాధ, ప్రిన్సిపాల్ పరిమళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహిస్తామన్నారు. పూజలకు నిర్వహించే పూలను కొలిచే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. చెడుపై సాధించిన విజయమే దసరా పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆధ్యాపక బృందం, పాఠశాల బృందం పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్ శ్రీ కనక దుర్గ దేవాలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శ్రీ దేవీ శరన్నవ రాత్రుల ఉత్సవములు

## ప్రతి రోజు విశేష పూజలు – ప్రత్యేక అలంకరణలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో సన్నిధిలో ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శ్రీ దేవీ శరన్నవ రాత్రులు ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి వీరేశలింగంలు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మ వారు వివిధ అలంకారాలు, అవతారాలతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వర్ష సమయంలో ప్రజలు బయటకు రావద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణగూడ జలమండలి జిఎం టి. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ.. వర్షాలు కురిసే సమయంలో బయటకు రావద్దని హెచ్చరించారు. డ్రైనేజీలు పొంగిపోర్లే అవకాశం ఉన్నందున మ్యాన్ హోల్స్ మూతలు తెరిచే అవకాశం ఉంటుందన్నారు. నీటి ఉధృతికి మ్యాన్ హోల్స్ కనిపించక ప్రజలు అందులో పడిపోయే అవకాశం ఉన్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమయంలో సీవరేజ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలను హెచ్చరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రమాద స్పాట్లను గుర్తించి ఆ ప్రాంతంలో నిఘా ఉంచాలని వారికి విజ్ఞప్తి చేశారు. కమేలా ప్రాంతంలో నాలా గోడ కూలి, వాటర్ లైన్ డామేజ్ అయినందున నీటికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా బస్తీ వాసులకు నీటిని అందజేస్తున్నట్లు చెప్పారు. పైప్ లైన్ మరమ్మత్తు జరిగే వరకు ప్రజలు సంయమనంతో టాంకర్ల నీటిని వాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎక్కువ పెన్షన్ల సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగుల పెన్షన్ దార్ల సమస్యలను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు సహకా రంతో సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరే టర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు.వీహెచ్ పీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు శనివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్, ఎంజెఏఫ్ నాయకులు మనోహర్ పెన్షన్ దారులతో కలిసి ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విక లాంగులకు చేయూతగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే,అధికంగా పెంచి పెన్షన్లు అందిస్తామని ఇచ్చిన హామీ అమలు కావడం లేదని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళాలని కోరారు. దీనికి స్పందిం చిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడు తూ, రాష్ట్రంలో వరదలు వచ్చిన కారణంగా సమస్యలతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్ల క్ష్యం వల్ల రైతులకు యూరియా అందకుండా పోయిందన్నారు. ఆయా వివిధ సమస్యల వల్ల పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కొంత ఆలస్యమై ఉండవచ్చునని, మీ సమ స్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పరి ష్కరిస్తుందని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ భరోసానిచ్చారు.

# టీడీపీ అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మ దేవుని సురేష్ కన్నుమూత





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మ దేవుని సురేష్ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఇన్ ఛార్జ్, ప్రముఖ సంఘ సేవకులు మండల రాధ క్రిష్ణ యాదవ్, మల్కాజిగిరి కో ఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి తదితరులు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. భౌతిక ఖాయాన్ని సందర్శించి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ టీడీపీ అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మదేవుని సురేష్ మరణం బాధాకరమ న్నారు.ఆయన టిడిపి పార్టీకి ఎనలేని సేవలు అందజేశారని ఆయన ఆత్మకు శాంతి కలగా లని ఆ దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. టీడీపీలో చేరిన నాటి నుండి పార్టీ అధికారం లో ఉన్నా, లేకున్న ఇప్పటి వరకు క్రమశిక్షణ తో పార్టీ అభ్యున్నతికి విశేషంగా కృషి చేశా రని ఆయన సేవలను కొనియాడారు. నివా ళులర్పించిన వారిలో వివిధ డివిజన్ ల అధ్యక్షులు పిట్ల రామకృష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, భిక్షపతి గౌడ్, బుర్ర రాజు గౌడ్, రమేష్, సోమశేఖర్, అల్వాల్ టిడిపి సెక్రటరీ నర్సింగ్ రావు, నాయకులు నర్సింహ చారి, లక్ష్మణ్, సాయి, దశరథ్, ప్రతాప్ ఉన్నారు.

# మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన సంరెడ్డి భుజంగరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకేంద్ర మాజీ మంత్రి, మల్కాజ్గిరి మాజీ పార్లమెంట్ సభ్యులు సర్వే సత్యనారాయణను హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, జూబ్లీ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు తాళ్ల నిరంజన్‌గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత పార్టీలో చేరిన అడ్వకేట్ సాయి మహేష్ సతీమణి జాహ్నవి సుందరి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత నాయకత్వంలో సంపత్ అన్న ఆధ్వర్యంలో శనివారం అడ్వకేట్ సాయి మహేష్ సతీమణి అడ్వకేట్ జాహ్నవి సుందరి 50 మంది మహిళలతోకల్సి తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భం గా ఏమ్మెల్సీ, అధ్యక్షురాలు కవిత ప్రత్యేకంగా అడ్వకేట్ జాహ్నవి సుందరి మెడలో కండువావేసి, జాగృతిలోకి ఆహ్వానించి, తగిన సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జాగృతిలో చేరేందుకు మహిళలు, నిరుద్యోగులు ఎంతో ఉత్సాహంగా చేరేందుకు ముందుకు వస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు, తెలంగాణ ప్రజలు జాగృతికి బ్రహ్మరథం పట్టాలని ఆమె కోరారు. అనంతరం జాగృతిలో చేరిన అడ్వకేట్ జాహ్నవి సుందరి ప్రసంగిస్తూ జాగృతి అధ్యక్షురాలు,ఏమ్మెల్సీ కవిత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తాను పోషించిన పాత్రను రాష్ట్ర ప్రజలు,విదేశాల్లోనున్న తెలంగాణ ప్రజలు, మహిళలు ఏప్పటికి మర్చిపోరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు పెద్దపీటం వేసిన ఘనతకూడా తనకే దక్కుతుందన్న విషయం తెలంగాణ మహిళలందరికి తెలిసిందేనని ఆమె చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడమే తన జీవిత లక్ష్యమన్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలు,నిరసన కార్యక్రమాలకు తాను ఆకర్షితులై జాగృతిలో స్వచ్ఛంధంగా చేరినట్లు ఆమె తెలిపారు. జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టే అన్ని రకాల పిలుపు,నిరసన,ఆందోళన కార్యక్రమాల్లో అత్యధికంగా మహిళలను భాగస్వామ్యంచేసి, కార్యక్రమాలను దిగ్విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా పాటుపడతానని ఆమె చెప్పారు. కవితను కల్సిన వారిలో జాగృతి నాయకులు నంద్యాల అనిల్‌కుమార్, కళ్యాణ్,సమిత, వాణి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్యవర్ మోహే వివాహ రాయబారిగా హైదరాబాద్‌కు చెందిన సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూజ్ ఎంపిక




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : భారతదేశపు ఐకానిక్ వెడ్డింగ్ ఫ్యాషన్ బ్రాండ్, మాన్యవర్ మోహే, భారతీయ వివాహ పరిశ్రమలో ప్రారంభించబడిన మొట్టమొదటి మాన్యవర్ మోహే వెడ్డింగ్ అంబాసిడర్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూజ్ ను నియమించినట్లు గర్వంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన ప్రకటన జూబ్లీహిల్స్ లో విడుదల చేశారు. వెడ్డింగ్ సూత్ర సహకారంతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, నేటి వివాహ కార్యక్రమాలు రూపొందించే అత్యంత స్టైలిష్ మరియు ప్రభావవంతమైన నిపుణులను ఒకచోట చేర్చి, సృజనాత్మకత, నాయకత్వం, ఆవిష్కరణలను జరుపుకుంటుంది. బ్రైడల్ మేకప్ ఆర్టిస్ట్ మరియు విద్యావేత్తగా దశాబ్దానికి పైగా అనుభవంతో, తమన్నా రూజ్ పెళ్లి అందాన్ని వ్యక్తిత్వం మరియు చక్కదనం యొక్క వ్యక్తీకరణగా మార్చే కళకు మార్గదర్శకత్వం వహించింది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఆమె మాన్యవర్ మోహేతో కలిసి వివాహ ఫ్యాషన్ మరియు అందం యొక్క ప్రపంచాలను అనుసంధానించడానికి, భారతీయ వివాహాలలో శైలి లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సహకరిస్తుంది. తమన్నా రూజ్ మాట్లాడుతూ మాన్యవర్ మోహే వివాహ రాయబారిగా ఎంపిక కావడం గౌరవంగా ఉంది. వెడ్డింగ్ సూత్ర ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు కూడా గెలవడం సంతోషం, మేకప్ ఎల్లప్పుడూ నా కథ చెప్పే భాష, భారతదేశంలో వివాహ ఫ్యాషన్‌ను నిర్వచించే ప్రప్రథమైనది మన్యవార్ ఈ సహకారం పరిపూర్ణ సినర్జీగా అనిపిస్తుంది. ఈ కూటమి ద్వారా, మాన్యవర్ మోహే మరియు వెడ్డింగ్‌సూత్ర భారతీయ వివాహాల గొప్పతనాన్ని జరుపుకోవడమే కాకుండా దాని భవిష్యత్తును రూపొందించే సృజనాత్మక స్వరాలను తెలియ చేయాలనే వారి దృక్పథాన్ని పునరుద్ఘాటిస్తున్నారు.

# స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెంపు అవసరం :ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్: విదేశీ దిగుమతులు తగ్గించి స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెంచితేనే భారత్ స్వయం సమృద్ధిని సాధించగలదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్‌లో పార్క్ హయత్‌లో భారత్ గ్లోబల్ ఇండస్ట్రీస్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పారిశ్రామిక, వ్యాపార వర్గాల ప్రతినిధులు జీఎస్టీ, విదేశీ వాణిజ్యం, స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యం వంటి అంశాలపై చర్చించారు. అమెరికా సుంకాల ప్రభావం నేపథ్యంలో స్వదేశీ వస్తువుల వినియోగం మరింత పెరగాలని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమ పెద్దలు పాల్గొన్నారు.



# టీటీపీఏ ఆధ్వర్యంలో ప్రముఖులకు ఘన సన్మానం



హిమాయత్‌నగర్ : జీఎస్టీ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్ గా నియమాకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు అడిషనల్ సోలిసిటీ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్ లను తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్(టీటీపీఏ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీటీపీఏ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జ్ వాకిటి రామకృష్ణారెడ్డి, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ సంయుక్తారాణి, నల్సార్ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ డాక్టర్ కె.విద్యుల్లతా రెడ్డి పాల్గొని 'జీఎస్టీ ట్రిబ్యునల్ రోల్ ఆఫ్ టాక్స్ ప్రొఫెషనల్' అనె అంశంపై ప్రసంగించారు. కన్వీనర్ గా న్యాయవాది అంజలి వ్యవహ రించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.నర్సింగ్ రావు, కార్యదర్శి పి.గోపాల్, ట్రెజరర్ కె.హుస్సేన్ వల్లి, కె.వి.రమణమూర్తి, బి.దుర్గాప్రసాద్ రావు, ఎస్.రామరావు, సి.హెచ్.శ్రీనివాస్, పీ.వీ.సుబ్బారావు, సి.హెచ్.నర్సిరెడ్డి, వి.నాగేంద్రప్రసాద్, ఎం.అమరేందర్, ఎం.దయాకర్ రెడ్డి, నాగేష్ రంగి, డా.టి.రమేష్ బాబు, టీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి-ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈనెల 22వ తేదినుంచి ప్రారంభంఅయ్యే శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు భక్తిభావంతో,శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకుని,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ కోరారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"కల్సి,శ్రీదుర్గామాత నవరాత్రి విగ్రహాల తరలింపు, మండపాలవద్ద శ్రీదుర్గామాత విగ్రహాల ప్రతిష్టకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు తమ మండపాలవద్ద నిత్యం అప్రమత్తంగా ఉండి, మండపంలోనే నిద్రపోవాలని,షాట్ సర్క్యూట్‌వంటిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, మండపాలవద్ద సి.సి.కెమెరాలను తాత్కలికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టించే దుర్గామాత విగ్రహాల మండపాలను జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మండపాల నిర్వాహకులు మండపంవద్ద నిత్యం అమ్మవారి భక్తిగీతాల ఆలపన,భజన కార్యక్రమాలు చేపట్టి,మండపాల్లో అధ్యాత్మిక వాతావరణంతో పరిఢవిల్లాలన్నారు. డి.జె.లకు ఏమాత్రం అనుమతిలేదని, ఏవరైనా డి.జె.లను పెడితే,మండపాల నిర్వాహకులమీద,డి.జె.ల యాజమాన్యాలమీదకూడ కఠిన చర్యలు తీసుకోవడమేగాక, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మంగళ్‌హాట్‌నుంచి తరలివెళ్ళే దుర్గామాత విగ్రహాలను మండపాల నిర్వాహకులు పోటాపోటీగా తరలించికుండ ,నిదానంగా,ట్రాఫిక్‌కు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తరలించాలని,విగ్రహాల తరలింపులో రోడ్లమీదనున్న విద్యుత్ వైర్లమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీదుర్గామాత విగ్రహాల తయారికి మంగళ్‌హాట్,ధూల్‌పేట్ పరిసరాలు ప్రధాన కేంద్రాలు కావడంవల్ల, తమ పోలీసులుకూడా విగ్రహాల తరలింపులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండ తమవంతు విధులు నిర్వహిస్తున్నారని,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకుకూడ మండపాల నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ కోరారు.

# ప్రతీ రాజకీయ వేత్త సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

● ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ● నిరంతరం ప్రజా సేవలో ఉంటున్న అంజన్ కుమార్ యాదవ్ అభినందనీయుడు – మంత్రి వివేక్ వెంకట్ స్వామి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..ప్రజా క్షేత్రంలో ఉండాలన్న తలంపుతో రాజకీయాలకు వస్తున్న ప్రతీ నాయకుడు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పార్టీ నేతలకు సూచించారు. ఏకేవై ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ముఖ్యఅతిధులుగా పాల్గొని లబ్దిదారులకు కళ్ళఅద్దాలను అందజేశారు. ఈ సందర్భంగ విశ్వనాథన్ మాట్లాడుతూ నా చిన్న తనం నుండే సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటు 14 సంవత్సరాలు బ్లెడ్ డోనేషన్ చేయు సందర్భంములో ఎంతో సంతృప్తి కలిగేది. నేడు ఇక్కడ అంజన్ కుమార్ యాదవ్ తన పేరుతో ఏకైవై షౌండేషన్ ఏర్పాటు చేసి వందల మందికి ఉచితంగ కంటి పరిక్షలు నిర్వహించడంతో పాటు మందులు అవసరమైన వారికి సర్జరీలు చేయించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని పేర్కొంటు జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమానకి, బస్తీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా రాజకీయాలలో ఉంటున్న అంజన్ కుమార్ యాదవ్ ఎంపిగా తన పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారు. అలాగే తనకు ఉన్నంతలో పేద బడుగుబలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో షౌండేషన్ ఏర్పాటు చేసి ఆ దిశగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్న అంజన్ కుమార్ యాదవ్ అభినందనీయుడు అని పేర్కొన్నారు. అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత 15 రోజులుగా ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి 1500 మందికి పైగా కంటి పరిక్షలు నిర్వహించి 1200 మందికి ఉచితంగ కళ్ళఅద్దాలు, మందులు అందజేయడంతో పాటు ఆరోగ్యం అనుకూలించిన 22 మందికి క్యాటరాక్ ఆపరేషన్లు జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర యూత్ విభాగం నేతలు నిజాముద్దీన్, అరవింద్ కుమార్ యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ గౌడ్, కార్పొరేటర్ సంగీతా యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన, ఎర్రగడ్డ డివిజన్ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, రవి గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ కి చెందిన నౌసిన్ బేగం వైద్య అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి కింద సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.70,000/- వేలు ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, మంత్రిప్రగడ



సత్యనారాయణ, అష్రాఫ్, గోపాల్, లింగం ,సత్యనారాయణ, దర్శన్, వేణు గోపాల్ రెడ్డి, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు ముంపుకు గురికాకుండా చర్యలు



### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మేజర్‌న్యూస్:వరుసగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పోచమ్మ గుడి మెయిన్ రోడ్డుపై శనివారం వరద నీటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ల మరమ్మతు పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ టి ఐ ఎఫ్ ఆర్ గ్రౌండ్ నుంచి గత నాలుగు రోజులుగా వస్తున్న భారీ వరద నీళ్లు సాయి నగర్ కృష్ణారెడ్డి బంజారా కాలనీ నాగార్జున నగర్ ఫేస్ 1 శివ సాయి నగర్ మీనాక్షి నగర్ లక్ష్మీ నరసింహ కాలనీ తదితర కాలనీలను ముంచెత్తి స్థానిక కుటుంబాలు ఇబ్బందులు పడిన విషయమై ఆవేదన వ్యక్తం చేశారు.ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ మీదుగా అదే విధంగా ఈసీఐఎల్ టీ ఐ ఎఫ్ ఆర్ గ్రౌండ్‌లో నుంచి వస్తున్న వరద నీళ్లు సాయి నగర్ మీదుగా పోచమ్మ గుడి వద్ద ప్రధాన రహదారి మలుపు వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను మరమ్మతులకు గురి కావడం మూలంగా వరద నీళ్లు వెనక్కి తన్నుతూ కాలనీలను ముంచేత్తుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. పోచమ్మ గుడి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి వరద సాఫీగా కాప్రా నాగారం చెరువుల మధ్య నాలా లోకివెళ్లేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సాయి నగర్ అధ్యక్ష, కార్యదర్శులు సార. వినోద్ కుమార్, సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి భళ్ళమూడి రవి ప్రసాద్, ఆలయం అధ్యక్షుడు గోపాల కృష్ణ రాజు, చాడ నర్సింహారెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, వెంకటేష్, బలేశ్ స్థానిక నాయకు లు సార అనిల్ కుమార్, గంపా కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జై కృష్ణ, శేఖర్ , బాలాజీ, ప్రసాద్ , రెడ్డి , చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు ఇవ్వదు.. ప్రతిపక్ష పార్టీ అడగరూ..

సీతాఫలమండి, మేజర్ న్యూస్: గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి సర్కార్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పెన్షన్‌ల పెంపుకు అధికార పార్టీని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వికలాంగులకు 6000/- వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు నూతనంగా అప్లై చేసుకున్న పెన్షన్ దారులకు రూ.4000/- కండరాల క్షీణత వారికి రూ.15000/- ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్‌మాదిగ పాల్గొన్నారు. ఈ నెల 25న సికింద్రాబాద్ నియోజకవర్గం వికలాంగుల మరియు



చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు చల్లగూడెం దేవేందర్ మాదిగ, హరి మాదిగ మరియు వికలాంగుల చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే మన ఎజెండ

– బీఆర్ఎస్ పార్టీ నేతలతో మాగంటి సునిత



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 15 యేండ్లుగా మీతో మమేకమై కష్టసుఖాల్లో తోడుగా ఉన్న మీ నాయకుడు మాగంటి గోపీనాథ్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే నా ముఖ్య ఎజెండా అని ఆయన సతీమణి సునితా మాగంటి బీఆర్ఎస్ పార్టీ నేతల వద్ద స్పష్టం చేశారు. ఆ పార్టీ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ షఫి ఆద్వర్యంలో శనివారం జరిగిన బూత్ స్థాయి సమావేశంలో సునిత మాట్లాడుతూ మీ నాయకులు మాగంటి గోపీనాథ్ భౌతికంగా మన మద్య లేకున్నా ఆయన ఆశయాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అనివార్యం. నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి గోపీనాథ్ ఎంత కృషి చేశారో ఆయన అడుగుజాడలో నేను సైతం ముందుకు సాగుతానని స్పష్టం చేస్తు అండగా ఉండి బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతీ వక్కరు కృషి చేయాలని సూచించారు.. షఫి మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వంలో పేదమద్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిరిగి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందాలంటే జూబ్లీహిల్స్ నయోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ఆ దిశగా మార్గం చూపుతుందని పేర్కొంటు కేసీఆర్ అమలు పరిచిన షాదీముభారక్, కళ్యాణలక్ష్మీ, పింఛన్లు, రైతు బంధు లాంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళి కారు గుర్తు గెలుపుకు కృషి చేయాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు మార్గనిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ, కే.ఎన్.రెడ్డి, బషీర్, అరుణ్, శ్రీను, మూర్తి, జగ్గు, చాంద్, అహ్మద్, జావిద్ మహిళా నేతలు తనుజ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో యువత పాత్ర కీలకం

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గౌలిదొడ్డి అప్పర్ ప్రైమరీ పాఠశాల లో ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సిందూర్ తదితర జాతీయ అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. వారి శారీరక మానసిక అభివృద్ధి కోసం క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, యోగా మ్యాట్స్, చెస్ బోర్డులు వంటి క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే భారత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రధాని నరేంద్ర మోదీ కలలు కంటున్న వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా మోర్చా, యువమోర్చా, ఎస్టీ మోర్చా నాయకులు మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ .. ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు








మియాపూర్,మేజర్ న్యూస్ : ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మియాపూర్ సినీటౌన్ రోడ్ నుండి జేపీ నగర్ రోడ్ వరకు ప్రాంతాల్లో ఫూట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను ట్రాఫిక్ సిఐ సిబ్బందితో తొలగించారు.అనంతరం ట్రాఫిక్ స్టేషన్ హెడ్ ప్రశాంత్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించు కొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బం దులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేలా ఆక్రమణలను తొలగించామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ లు నవీన్,విట్టల్ రెడ్డి,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ మహ్మద్ అసద్‌ను నగర బహిష్కరణ చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాలపత్తర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గానున్న మహ్మద్ అసద్‌ను శనివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా,కాలపత్తర్ ఇన్‌స్పెక్టర్ సమర్పించిన రికార్డులను పరిశీలించిన తర్వాత రౌడీషీటర్ మహ్మద్ అసద్‌ను నగర బహిష్కరణ ఉత్తర్వుల నోటీసును జారీచేశారు. రౌడీషటర్ మహ్మద్ అసద్‌కు సంబంధించిన పూర్తి వివరాలను నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ప్రత్యేకంగా ప్రకటన జారీచేశారు.కాలపత్తర్‌లోని బిర్యానీ షా టేక్రీ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ మహ్మద్ అసద్ (27),స్థానికంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చట్ట విరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొంటున్నందున,ఫలక్‌నుమా డివిజన్ ఏ.సి.పి.ద్వారా నోటీసు అందిన ఏడు రోజుల్లోగా, తనను హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధినుంచి ఒక ఏడాదిపాటు ఏందుకు బహిష్కరించకూడదో కారణం తెలపాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. పైన పేర్కొన్న రౌడీషీటర్ మహ్మద్ అసద్‌మీద దాడి,హత్య,హత్యాయత్నం, క్రిమినల్ బెదిరింపులు,అల్లర్లు,బలవంతపు వసూళ్లు, ఆయుధాలను అక్రమంగా కలిగి ఉండడంవంటి నేరాలతోసహా 11 క్రిమినల్ కేసులు ఉన్నట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. రౌడీషీటర్ మహ్మద్ అసద్ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం,భయాందోళనలు సృష్టించడంలో ఎంతో పేరుగాంచాడని, అతని నిరంతర బెదిరింపుల కారణంగా,స్థానిక ప్రజలు అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నందునే, కాలపత్తర్ ఇన్‌స్పెక్టర్ సమర్పిచిన రికార్డులను పరిశీలించిన తర్వాత హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్,1348 ఫస్లీ,సెక్షన్ 26(1) నిబంధనల ప్రకారం రౌడీషీటర్ మహ్మద్ అసద్‌ను నగర బహిష్కరణ నోటీసు ఉత్తర్వును జారీ చే సినట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు.

# ఏహెచ్ పి ఐ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో వరుణ్ ఖన్నాకు ‘విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ’గా సత్కారం,

## ఆరోగ్య సంరక్షణ అంటే సేవ, పరిశ్రమ కాదు" అని ఏహెచ్‌పిఐ లీడర్షిప్ సదస్సులో తెలంగాణ గవర్నర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: “హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం”అనే అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు %-%3వ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ ఇండియా (ఏ హెచ్పిఐ)లీడర్‌షిప్ సమ్మిట్ శనివారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్‌లో ముగిసింది.ఈ సదస్సులో ఆరోగ్యరంగం, విధానాలు, పరిశ్రమల నుంచి ప్రముఖులు పాల్గొని ప్రజలకే ముందు నాయకత్వం, ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తు కోసం వ్యూహాత్మక ప్రణాళికపై చర్చించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, భారత ఆరోగ్య వ్యవస్థ బలపడాలంటే దార్శనిక నాయకత్వం కీలకం అన్నారు.ఆరోగ్య సంరక్షణలో సేవా భావనని ముఖ్యంగా సూచిస్తూ,“ఆరోగ్యాన్ని ఎప్పుడూ వ్యాపారంగా చూడకూడదు. దాన్ని ఎల్లప్పుడూ సేవగా భావించాలి. మన ఆరోగ్య వ్యవస్థ బలమైనది కేవలం సాంకేతికత లేదా కొత్త ఆవిష్కరణల ద్వారా మాత్రమే కాదు, దానిలోని కరుణ, సానుభూతి, నిజాయితీ ద్వారా కూడా ఉంటుంది. ప్రపంచంలో అతి యువతర దేశం అయిన భారత్ భవిష్యత్తు ప్రతి వ్యక్తి గౌరవంతో, నమ్మకంతో ఆరోగ్య సేవలు పొందే విధంగా ఉండేలా ఉండాలని అన్నారు. ఆరోగ్య రంగానికి గర్వకారణమైన క్షణం!క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా ‘విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ’ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా ఇచ్చారు. ఏహెచ్పిఐ లో 20 కంటే ఎక్కువ రాష్ట్ర అధ్యక్షులు నామినేషన్లు చేశారు. దేశం మొత్తం అనుభవజ్ఞులైన, గౌరవనీయులైన నేతల సమీక్ష ద్వారా వారిని మూల్యాంకనం చేశారు. ఖన్నా ఈ గుర్తింపుతో, తన ప్రతిభ, సాంకేతికత, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి ద్వారా రోగి-కేంద్రిత, వినూత్న ఆరోగ్య పరిష్కారాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకత్వాన్ని ప్రతిబింబించారు. ఇది దేశీయ ఆరోగ్య రంగంలో ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. ఈ సమ్మిట్‌లో ఆరోగ్య రంగంలోని ఇతర ప్రతిష్ఠాత్మక నాయకులను కూడా గుర్తించారు. వీరిని ఖచ్చితమైన జ్యూరీ మూల్యాంకన ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. ప్రసిద్ధ సర్జన్ డాక్టర్ జి. భక్తవత్సం“హెల్త్‌కేర్ లూమినరీ ఆఫ్ ఇండియా” అవార్డు పొందారు. డాక్టర్ ఫలక్ష్మి మద్రేకర్ ను “ఎమర్జింగ్ నర్స్ లీడర్”గా సత్కరించారు. న్యూరో ఫిజిషియన్ డాక్టర్ సర్వేష్ అగర్వాల్ ను “ఎమర్జింగ్ హెల్త్‌కేర్ లీడర్”గా గుర్తించారు. ఈ అవార్డులు భారతదేశ భవిష్యత్తు వైద్యం, సంరక్షణ పంపిణీలో వివిధ రంగాల నిపుణుల సహకారాన్ని హైలైట్ చేస్తాయి. వరుణ్ ఖన్నా ఈ అవార్డు అందుకోవడం ద్వారా తన కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, “ఈ గుర్తింపు కేవలం నా వ్యక్తిగత సాధన కాదు, రోగుల జీవితాలను మెరుగుపరచేందుకు కృషిచేస్తున్న ప్రతి వైద్యుడు, నర్సు, ఆరోగ్య నిపుణుల సమిష్టి ప్రయత్నానికి ప్రతీక. భారతదేశంలో ఆరోగ్య వ్యవస్థ స్థిరంగా ఉండడానికి రాత్రికి రాత్రే సాధ్యం కాదుబీ ఇది మన గత పాఠాలు భవిష్యత్తు కోసం సాహసోపేతమైన సంస్కరణల ద్వారా రూపకల్పన కావాలి. ప్రతి రోగికి ప్రాప్యత, గౌరవం, నమ్మకాన్ని అందించడం మా లక్ష్యం. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ లో మా విధానం క్లినికల్ పక్షపాతంతో, ఫలితాలపై దృష్టి సారించి, డిజిటల్ విధానాలతో కొనసాగుతోంది. ఈ అవార్డు నన్ను, నా బృందాన్ని, భారతదేశానికి గర్వించదగిన ఆరోగ్య వ్యవస్థ నిర్మించడానికి ప్రేరేపిస్తుంది” అని ఆయన చెప్పారు. ఈ సమ్మిట్‌ను ఏ హెచ్ పి ఐ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ థామస్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఐ. సహదుల్లా, హెల్త్ పాలసీ కమిటీ చైర్మన్ శ్రీ విశాల్ బాలి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిర్ధర్ జె. గ్యాని నేతృత్వంలో నిర్వహించారు. నాయకత్వ అభివృద్ధి, విధాన వాదన, జ్ఞాన భాగస్వామ్యం ద్వారా భారత్‌లో రోగి-కేంద్రిత, స్థిరమైన ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి ఏ హెచ్ పి ఐ తన కట్టుబాటును మళ్లీ ధృవీకరించింది. భారతదేశ భవిష్యత్తు కోసం సాంకేతికత ఆధారిత, ప్రజలకై కేంద్రంగా ఉన్న ఆరోగ్య సంరక్షణ నమూనాలను రూపొందించేందుకు నాయకులు, సంస్థల నిబద్ధతలతో శిఖరాగ్ర సమావేశం ముగిసింది.

# పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

## - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చంపాపట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం లో ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్లపై పెద్ద యుద్ధం జరుగుతున్నా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ ఎమ్మార్పీ ఎస్ ఇంచార్జి మల్లెపూగు రాజు, అనంత సురేష్, నర్సింగ్ రావు, బైగాలా రాము, కట్ట లక్ష్మి, శంకర్, ఏసన్న, నల్లన్న, పాకిరన్న, రాములు, మరియు బిజెపి సీనియర్ నాయకులు రాజేష్, కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను నిలదీసిన డాక్టర్ కోట నీలిమ

## వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరసన



అమీర్ పేట,మేజర్ న్యూస్:భారీ వర్షాల కారణంగా వరద నీటిలో మునిగిన కాలనీల్లో పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ పర్యటించారు.బ్రాహ్మణవాడ ప్రాంతంలో డ్రైనేజీ లీకవుతోందని, పక్కనే నిర్మాణంలో ఉన్న భవనం యజమాని డ్రైనేజీని అడ్డుకుని రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని తదితర సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన కోట నీలిమ ఉన్నతాధికారులకు సమస్య గురించి వివరించి 24 గంటల్లో పరిష్కరించాలని కోరారు.అయితే అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు మళ్లీ ఆమెకు తెలిపారు.శనివారం బ్రాహ్మణవాడకు తిరిగి వచ్చిన నీలిమ అధికారులను అక్కడికి పిలిపించారు.డ్రైనేజీ బ్లాకేజీ, ప్రభుత్వ స్థలం ఆక్రమించి సాగిస్తున్న నిర్మాణాలపై ఆమె అధికారులను నిలదీశారు.ఈ రెండు సమస్యలు పరిష్కారమయ్యే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని అక్కడే భీష్మించుకుని కూర్చున్నారు.ఈ క్రమంలో స్థానికులతో కలిసి సత్యాగ్రహ దీక్ష కూడా నిర్వహించారు.కోట నీలిమ ఒత్తిడికి తలొగ్గిన అధికారులు వెంటనే డ్రైనేజీ బ్లాకేజీని తొలగించి మురుగునీరును క్లియర్ చేశారు.ఆ తర్వాత రోడ్డును ఆక్రమించి కట్టిన ప్రహరీ గోడను జేసీబీతో కూల్చివేశారు.చాలా రోజులుగా డ్రైనేజీ లీకేజీ వల్ల దుర్గంధంతో బాధపడుతున్నామని,రోడ్డు ఆక్రమణ వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.కోట నీలిమ చొరవతో తమ దీర్ఘకాలిక సమస్యలకు తక్షణ పరిష్కారం లభించిందని వారు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పాఠశాలలకు సోమవారం నుంచి దసరా సెలవుల నేపథ్యంలో శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింత పెరిగిందని అన్నారు.9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారు చేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనది అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని.... స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు





చందానగర్,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా పఖ్వాడ' (సేవా కార్యక్రమాల పక్షోత్సవాలు)లో భాగంగా బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షత శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ఓల్డ్ హఫీజ్ పేట్ హనుమాన్ దేవాలయంలో మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు, ప్రతి పౌరునికి ఆదర్శనీయం అన్ని అన్నారు.పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం, అభివృద్ధి ఉంటాయని ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వచ్ఛ భారత్' పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, ప్రాంగణాన్ని శుభ్రపరచడం ద్వారా ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని అన్నారు.మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని, ఆయన ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య,రవి గౌడ్,శ్రీధర్ గౌడ్, శ్రీశైలం,సత్యనారాయణ, బాబు రెడ్డి, జగన్ గౌడ్,రాజు ముదిరాజ్, సురేష్, పవన్,పాలం శ్రీను, సుబ్బారావు, రామారావు, మునిగొండ నవీన్,రాజు,మనోజ్,దేవేందర్ దాస్, నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీకి గచ్చిబౌలి డివిజన్ జర్నలిస్ట్ కాలనీ వాసులు వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ ఫేస్ 3 వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ పేజ్-3 మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు గోపరాజు ,కమిటీ సభ్యులు సభ్యులు భీమ గాని మహేశ్వర్, డి కమలాకరాచార్య, కాలనీ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ వేణుగోపాలరావు, సీనియర్ జర్నలిస్టులు ప్రభాకర్ రావు, హనుమంతరావు, సైదారెడ్డి, పెద్దిరాజు, కాసుల ప్రతాపరెడ్డి, పద్మనాభ రెడ్డి, ఏవీ నరసింహారావు, దోర్బాల బాల శేఖర్ శర్మ, బాల మురళి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్ పొందిన 49 మందిపై కేసు నమోదు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ):జలమండలి సరఫరా చేస్తున్న మంచినీటి పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన 49 వ్యక్తుల మీద జలమండలి విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసారు.వివరాల్లోకి వెళ్తే%ొ% జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ -4, రెడ్‌హిల్స్ హై లెవెల్ సెక్షన్ పరిధిలోని బజార్ ఘాట్ లో మైరాజ్ %ఆ% ఇరామ్ ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్స్, డోర్.11-5-340, ఈ అపార్ట్‌మెంట్ శ్రీ అఖీల్ %ఆ% 47 మంది పేరుతో నమోదు చేయబడింది. వీరు జలమండలి అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా 20 ఎంఎం నల్లా కనెక్షన్ తీసుకున్నారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో బయటపడ్డ ఈ విషయం పై సంబంధిత యజమానులు 48 మంది మీద నాంపల్లి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేసారు. ఓ అండ్ ఎం డివిజన్ -4, హిందీ నగర్ సెక్షన్ పరిధిలో అఘాపురాలో ఇంటి నెం. 5-6-99 ప్రాంగణంలో రెండు 20ఎంఎం అక్రమ నీటి కనెక్షన్లు గుర్తించారు. ఈ భవనం శ్రీ సలాహుద్దీన్ పై విజిలెన్స్ అధికారులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్, హైదరాబాద్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేసారు.అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.ఎవరైనా అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తించినా, డొమెస్టిక్ కనెక్షన్ తీసుకుని కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించినట్లయితే జలమండలి విజిలెన్స్ బృందంకు లేదా 99899 98100 నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగలరు.

## తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ డైరెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన, ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర పురావస్తు,మ్యూజియంల విభాగానికి కొత్త డైరెక్టర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్, డీన్ చరిత్ర శాఖ అధ్యక్షులు సీనియర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి ని నియమించింది. ఆయన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, పురావస్తు రంగాలలో విశిష్టమైన సేవలు అందించి, శాస్త్రీయ పరిశోధనల్లో విశేష కృషి చేశారు. ఆయన అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పురావస్తు ప్రాధాన్యాన్ని వివరించారు. డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని చారిత్రక స్మారకాలు, వారసత్వ కట్టడాలు, మ్యూజియంల అభివృద్ధి, సంరక్షణ, ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ప్రొఫెసర్ కుతాడి తెలిపారు. అలాగే, తెలంగాణ ప్రాచీన చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడంలో మరింత ముందడుగు వేయాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి కృష్ణ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా చరిత్రకారులు, విద్యావంతులు, మేధావులు, పరిశోధకులు ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడికి అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో తెలంగాణ వారసత్వ సంపద మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాంధీ నగర్ ఐలా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గాంధీ నగర్ ఐలా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ ఐలా నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలిపారు. పారిశ్రామిక వాడలోని మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..